UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763
Shaik Sabjee
9440016343
P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది: 27.01.2020

# శాసనమండలి రద్దు సమంజసం కాదు -యుటియఫ్

మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించ దిశగా చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వేదికగా వున్న శాసనమండలిని రద్దు చేయడం సమంజసం కాదని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, నిరుద్యోగులు ప్రతినిధులను చట్ట సభల్లోకి ఎన్నుకునే అవకాశం ఒక శాసనమండలిలోనే ఉంది.

ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్, చిరుద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎన్నికల్లో వారు తమ ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం చేసుకునే అవకాశం శాసనమండలి రద్దుతో కోల్పోయారు.

అధికారపార్టీ బిల్లులు వెంటనే ఆమోదం పొందలేదనే కారణంతో శాసనమండలిని రద్దు చేయడం ప్రజాస్వామిక చర్య కాదని యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం అభిప్రాయం.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి